RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 91 | మంగళవారం 4 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

### జోగినిలకు ప్రత్యేక గుర్తింపు..

# కార్డులు జారీ చేస్తాం!

- ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నివిధాలా అండ
- అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు
- బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు
- దర్శనాలు సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేశారు
- మంత్రి పొన్నం ప్రభాకర్





లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.

వార్త 2లో



### విద్యార్థులపై కేసులు ఉండవు..

## హామీపై కట్టుబడి ఉన్నాం: సుప్రీంకోర్టుకు కేంద్రం వివరణ

విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్ ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విద్యార్థులపై నమోదైన కేసులను ముందుకు తీసుకెళ్లబో1మన్న తమ హామీకి కట్టుబడి ఉన్నామని ధర్మాసనానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ హామీని అత్యంత బాధ్యతగా అమలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది,

2



### బ్రిజ్ భూషణ్‌కు కోర్టులో ఊరట..

## స్పందించిన మహిళా రెజర్లు..

భారత మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన లైంగిక వేధింపుల కేసులో భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయన్ను నిర్దోషిగా ప్రకటిస్తూ.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అశ్విని పన్వార్ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సహ నిందితుడిగా ఉన్న డబ్ల్యూఎఫ్ఐ మాజీ అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌ను కూడా కోర్టు నిర్దోషిగా ప్రకటించింది.ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రముఖ రెజ్లర్లు వినేశ్ ఫోగాట్, బజరంగ్ పూనియాలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

2



### మరో పేపర్ లీక్.. స్టూడెంట్స్‌కు

## కాక్రోచ్ జనతా పార్టీ మద్దతు

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో పేపర్ లీకైనట్టు ఆరోపణలు రావడంతో అక్కడి విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాక్రోచ్ జనతా పార్టీ తాజాగా ఝార్ఖండ్ విద్యార్థులకు మద్దతు ప్రకటించింది. రాజధాని రాంచీలో ప్రస్తుతం విద్యార్థుల నిరసనలు మిన్నంటాయి. పేపర్ లీక్ ఉదంతంపై దర్యాప్తు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహాతో ఆదివారం ఆమరణ దీక్ష ప్రారంభించారు. వారాల తరబడి నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని మహాతో ఆరోపించారు. కమిషన్, ప్రభుత్వం తీరుతో విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు.

2



2

### నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి

## రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్? డైరెక్టర్? రాహుల్? దేవరాజ్?తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు.నిమ్స్?లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు.



2

### ఇకపై జంతర్ మంతర్ వద్ద

## ఆందోళనలు, నిరసనలు బంద్?

### ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం

## సంతోషకరం: కిషన్‌రెడ్డి



డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు.

2

### అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి

## మోసం చేశారు..

అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ నేతలు మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఈరోజు (సోమవారం) మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలో గడ్డం వేణు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ప్రస్తావించారు. రెండు పేజీల సూసైడ్ నోట్‌లో సీఎం, డిప్యూటీ సీఎం, రాహుల్‌గాంధీకి రాశారని.. ఈ లేఖను వారికి షేర్ చేయాలని ఆయన తన సూసైడ్ నోట్‌లో తెలిపారని అన్నారు. గడ్డం వేణు రాసింది సూసైడ్ నోట్ కాదని కాంగ్రెస్ పాలనపై ఛార్జ్‌షీట్ అని చెప్పుకొచ్చారు.

2



# జోగినిలకు ప్రత్యేక గుర్తింపు.. కార్డులు జారీ చేస్తాం!

ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండ

అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు

బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు

దర్శనాలు సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేశారు

మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## విద్యార్థులపై కేసులు ఉండవు.. హామీపై కట్టుబడి ఉన్నాం: సుప్రీంకోర్టుకు కేంద్రం వివరణ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్ (ఖీ×=)ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విద్యార్థులపై నమోదైన కేసులను ముందుకు తీసుకెళ్లబోమన్న తమ హామీకి కట్టుబడి ఉన్నామని ధర్మాసనానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ హామీని అత్యంత బాధ్యతగా అమలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది,విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వం కోర్టుకు ఇచ్చిన హామీ కేవలం మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కనిపించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా విద్యార్థులపై అనవసరమైన చట్టపరమైన చర్యలు కొనసాగించకూడదని సూచించింది. విద్యార్థులపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్‌ల దర్యాప్తు అంశంపై వివాదం కొనసాగుతుండటంతో, ప్రభుత్వం తన హామీని ఎలా అమలు చేస్తుందనే అంశంపై కోర్టు దృష్టి సారించింది ). ఇక విద్యార్థుల ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న సీజేపీ మాత్రం ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని ఎఫ్ఐఆర్‌లను పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది. హామీలు అమలు కాకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది.

## బ్రిజ్ భూషణ్‌కు కోర్టులో ఊరట.. స్పందించిన మహిళా రెజర్లు..

స్పోర్ట్స్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన లైంగిక వేధింపుల కేసులో భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయన్ను నిర్దోషిగా ప్రకటిస్తూ.. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అశ్విని పన్వార్ తీర్పు వెలువరించారు. ఈ కేసులో సహ నిందితుడిగా ఉన్న డబ్ల్యూఎఫ్ఐ మాజీ అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌ను కూడా కోర్టు నిర్దోషిగా ప్రకటించింది.ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రముఖ రెజ్లర్లు వినేశ్ ఫోగాట్, బజరంగ్ పూనియాలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తీర్పు వెలువడిన వెంటనే వారు సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ... అధికార పక్షానికి చెందిన బలమైన నాయకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించడానికే తాము ఎంతో ధైర్యంతో జంతర్ మంతర్ వద్ద వీధిపోరాటాలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. తమ అధికార, ఆర్థిక బలంతో బ్రిజ్ భూషణ్ అనేక మంది బాధితులను బెదిరించి ఫిర్యాదులను వెనక్కి తీసుకునేలా చేశారని తెలిపారు. అయినప్పటికీ కొంతమంది మహిళా రెజ్లర్లు లొంగకుండా కోర్టులో సుదీర్ఘ పోరాటం చేశారని వినేశ్ ఫోగాట్ పేర్కొన్నారు.ఈ కేసు వేసిన తొలి రోజు నుంచే వ్యవస్థలు, ప్రభుత్వం మొత్తం బ్రిజ్ భూషణ్‌ను కాపాడేందుకే పనిచేసేలా సంకేతాలు కనిపించాయని మహిళా రెజర్లు ఆరోపించారు. ఈ తీర్పుతో తమ పోరాటం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. న్యాయవాదులతో చర్చించి త్వరలోనే ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేయనున్నట్లు వినేశ్ పేర్కొన్నారు. బాధితులైన మహిళా రెజ్లర్లు అధైర్యపడకుండా న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

## మరో పేపర్ లీక్.. స్టూడెంట్స్‌కు కాక్రోచ్ జనతా పార్టీ మద్దతు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో పేపర్ లీకైనట్టు ఆరోపణలు రావడంతో అక్కడి విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాక్రోచ్ జనతా పార్టీ తాజాగా ఝార్ఖండ్ విద్యార్థులకు మద్దతు ప్రకటించింది. రాజధాని రాంచీలో ప్రస్తుతం విద్యార్థుల నిరసనలు మిన్నంటాయి. పేపర్ లీక్ ఉదంతంపై దర్యాప్తు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహాతో ఆదివారం ఆమరణ దీక్ష ప్రారంభించారు. వారాల తరబడి నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని మహాతో ఆరోపించారు. కమిషన్, ప్రభుత్వం తీరుతో విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తమ డిమాండ్స్‌కు ఆమోదం తెలిపే వరకూ తన దీక్ష కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల జరిగిన ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో టీడీపీఎల్ ద్వారా జరిగిన పరీక్షలను సమీక్షించాలని డిమాండ్ చేశారు.ఏ ఎగ్జామ్‌లోనైనా పేపర్ లీక్ జరుగుతూనే ఉందని ఒక విద్యార్థులు మండిపడ్డారు. ఈ విషయాలపై సీఎం హేమంత్ సోరెన్ తమతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అవకతవకలపై దర్యాప్తు జరపాలని కోరారు. ఈ నిరసనలపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. తాను ఝార్ఖండ్ విద్యార్థులతో మాట్లాడినట్టు చెప్పారు. విద్యార్థులకు సీజేపీ మద్దతు ప్రకటిస్తోందని అన్నారు.

## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్? డైరెక్టర్? రాహుల్? దేవరాజ్?తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు.నిమ్స్?లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

### ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు: దామోదర

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు.దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రొబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రొబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జేలోనూ విజయవంతంగా రొబోటిక్ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం: కిషన్‌రెడ్డి

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో..ౄఖూజ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ౄఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు.

### 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుంది..

తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఇవాళ (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ౄఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వు ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.

### 2వేల మందికి ఉద్యోగాలు...


దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడ దొరికే +-8 (మంచి క్వాలిటీ) బొగ్గు కారణంగా.. మొత్తం రూ.43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు మించి ఆదాయం కూడా వస్తుందని వివరించారు. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా దక్కడంతోపాటుగా.. సింగరేణి భవిష్యత్తు అభివృద్ధికి అవసరమైన వనరులు లభిస్తాయని వెల్లడించారు. ప్రభుత్వానికి, సింగరేణికి, విద్యుత్ రంగానికి, ఉద్యోగులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ.48వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

రూ. 1500 నగదు, 2 బైకులు స్వాధీనం

నేరేడుచర్ల, ఆగస్టు 3 అన్వేషనేత్రం

ొనేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో శివారులో ప్రభుత్వం నిషేధించిన అందర్ బహార్ పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే నేరేడుచర్ల ఎస్సై గోపాల్ రెడ్డి వారి సిబ్బందితో దాడి చేసి ఏడుగురు వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 52 పేకాలు, రూ.1500 నగదు, 3 సెల్ ఫోన్లు, 2 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నామని, ఎస్సై గోపాల్ రెడ్డి చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను కలిసిన చిన్న పత్రికల సంఘం రాష్ట్ర నాయకులు

హైదరాబాద్, ఆగస్టు 3 (ప్రతినిధి):

నకిరేకల్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశంను ఆయన వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ చిన్న పత్రికల సంఘం రాష్ట్ర నాయకులు అసెంబ్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి వై.ఎల్. అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోల రమేష్, రాష్ట్ర కోశాధికారి ఆజం ఖాన్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం చిన్న, మధ్యతరహా పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ప్రకటనల కేటాయింపులో పారదర్శకత పాటించడం, పెండింగ్ బిల్లులను సకాలంలో విడుదల చేయడం, చిన్న పత్రికల ప్రతినిధులకు అసెంబ్లీ పాస్‌లు మంజూరు చేయడం, చిన్న పత్రికల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, చిన్న, మధ్యతరహా పత్రికలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలను చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. సంఘం ప్రతిపాదించిన సమస్యలను ప్రభుత్వం, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగగా, చిన్న పత్రికల అభ్యున్నతికి ప్రభుత్వం సహకారం అందించాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.



# గ్రీవెన్స్ డేలో 58 వినతులు.. వేగవంతమైన విచారణకు ఎస్పీ ఆదేశాలు

**నల్లగొండ,ఆగస్టు 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల దినోత్సవంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధుల నుంచి వచ్చిన 58 మంది బాధితులు తమ వినతిపత్రాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదును ఎస్పీ స్వయంగా పరిశీలించి బాధితుల సమస్యలను ఆలకించారు. అనంతరం సంబంధిత పోలీసు



అధికారులతో మాట్లాడి, ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా విచారణ చేపట్టి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించిన ఎస్పీ.. ప్రతి అంశాన్ని పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని తెలిపారు. పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్న ఎస్పీ, తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఒక మారుమూల గ్రామం నుంచి సూర్యాపేట జిల్లా కేలో ఇండియా కబడ్డీ కోచ్ గా ఎంపిక అయినా సంకబుడ్డి అనిల్ యాదవ్

**నేరేడుచర్ల:- ఆగస్టు 23 అన్వేషనేత్రం**




సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో జన్మించిన సంకబుడ్డి అనిల్ యాదవ్ కు చిన్నప్పటి నుంచి కబడ్డీ మీద ఆసక్తి ఉండడంతో కబడ్డీ క్రీడలో చురుగ్గా పాల్గొనేవాడు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబం అయినటువంటి సంకబుడ్డి పద్మ మరియు గోపి యాదవ్ లకు జన్మించాడు. నిరుపేద కుటుంబం అయినప్పటికీ కుమారుడికి కబడ్డీ మీదున్న ఆసక్తి తెలుసుకొని తల్లిదండ్రులు ప్రోత్సహించారు. అనిల్ యాదవ్ మండల స్థాయి టోర్నమెంట్లు జిల్లా స్థాయి టోర్నమెంట్లు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లలో తన ప్రతిభను గుర్తించి తెలంగాణ బోర్డ్ తనను తెలంగాణ స్టేట్ తరపున ఎంపిక కావడం జరిగింది. ఇలా స్నేహితులు మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అనిల్ యాదవ్ గతంలో యువ తెలంగాణ ప్రో కబడ్డీ కి ఎంపిక అవ్వడం జరిగింది. కే లో ఇండియా సెంటర్ కు కబడ్డీ కోచ్ గా ఎంపికైనందుకు తల్లిదండ్రులు, స్నేహితులు మరియు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలానే అనిల్ యాదవ్ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము అని ఒక ప్రకటనలో తెలిపారు .

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**నేరేడుచర్ల: ఆగస్టు 3 అన్వేషనేత్రశీ**

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షులు లయన్ షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో, జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆనరబుల్ అడ్వైజరీ చైర్మన్ రాచకొండ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై సుమారు ?10,000 విలువైన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం




చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని, తాము అందించిన సహాయంతో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు కలిగే ఆనందం ఎంతో విలువైనదని అన్నారు. అదేవిధంగా నూకల కోటిరెడ్డి, రామయ్య తమ వంతు సహకారంగా ముద్రిత చూచిరాత పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన పుస్తకాలను అందించడం ద్వారా వారిని విద్యాపరంగా ప్రోత్సహించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గుండె సత్యనారాయణ, బాల వెంకటేశ్వర్లు, అడ్వైజరీ సభ్యులు కొట్టు లక్ష్మీనారాయణ గౌడ్, సభ్యులు శావయ్య, గరణి అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, మాతంగి సైదులు, కొనతం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గడువు దాటితే వ్యాపారాలపై చర్యలు.. ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

**ఆగస్టు నెలాఖరులోగా అనుమతి లేని వ్యాపార సంస్థలను గుర్తించాలి**

**కమిషనర్ బి. వంశీకృష్ణ ఆదేశం**

నల్లగొండ, ఆగస్టు (అన్వేషనేత్రం ప్రతినిధి): నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఏ వ్యాపార సంస్థ కూడా కొనసాగరాదని కమిషనర్ బి. వంశీకృష్ణ స్పష్టం చేశారు. లైసెన్స్ ఆదాయాన్ని పెంచడంతో పాటు నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని వ్యాపార సంస్థల్లో ఇంటింటి సర్వే



నిర్వహించి, అనుమతి లేకుండా కొనసాగుతున్న సంస్థలను గుర్తించాలని సూచించారు. గుర్తించిన సంస్థలు వెంటనే ట్రేడ్ లైసెన్స్ పొందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపార సంస్థలకు తెలంగాణ మున్సిపాలిటీల చట్టం--2019 ప్రకారం నోటీసులు జారీ చేసి, అవసరమైతే మూసివేత, స్వాధీనం వంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు నెలాఖరులోగా నగర పరిధిలో లైసెన్స్ లేని వ్యాపార సంస్థలు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే వార్డు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వార్డు అధికారి తమ పరిధిలో పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, అక్రమ నిర్మాణాల నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

# భూభారతి ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల డిమాండ్లకై కలెక్టర్‌కు వినతిపత్రం

**టీజీబీఎఫ్‌టీఎస్ఏ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమం**

నల్లగొండ,ఆగస్టు 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్‌టీఎస్) ఉద్యోగులు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ (టీజీబీఎఫ్‌టీఎస్ఏ) ఆధ్వర్యంలో జిల్లా సమన్వయకర్త జానీ పాషా నేతృత్వంలో ఉద్యోగుల ప్రతినిధులు కలెక్టరేట్‌కు చేరుకుని తమ సమస్యలను వివరించారు. రెవెన్యూ శాఖలో గత ఎనిమిదేళ్లుగా భూ సంబంధిత సేవల నిర్వహణలో ఎఫ్‌టీఎస్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారు తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు ప్రభుత్వ భూ సేవల అమలులో భాగస్వాములై రైతులు, ప్రజలకు భూ రికార్డుల నిర్వహణ, సాంకేతిక సహాయం, క్షేత్రస్థాయి సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఉద్యోగ భద్రత లేకపోవడం, సేవల పునరుద్ధరణలో జాప్యం, 15 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2026--27 ఆర్థిక





సంవత్సరానికి ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల సేవలను వెంటనే పునరుద్ధరించాలని, ప్రస్తుతం విధుల్లో ఉన్న 636 మంది ఉద్యోగులను కొనసాగించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, ఉద్యోగుల వివరాలను సమీకృత ఆర్థిక నిర్వహణ సమాచార వ్యవస్థ (ఐఎఫ్ఎంఐఎస్)లో నమోదు చేసి ప్రతి నెలా సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూభారతి పోర్టల్ నిర్వహణలో అనుభవం కలిగిన ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం నిరంతరంగా వినియోగించుకోవాలని, వారికి తగిన గుర్తింపు కల్పించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు ఉద్యోగుల ప్రతినిధులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన రెవెన్యూ సేవలు అందించడంలో ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల సేవలు కొనసాగించడం అవసరమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా నుంచి పాల్గొన్న నాయకుల్లో జిల్లా కోఆర్డినేటర్ జానీ పాషా, జిల్లా ట్రెజరర్ నాగరాజుతో పాటు నదీమ్, అశోక్, నరేష్, హర్ష, బాలాజీ, వాలు, సతీష్, అవినాష్, ముబీన్, శంకర్ తదితరులు ఉన్నారు.

# అబాకస్‌తో విద్యార్థుల్లో వేగవంతమైన గణన నైపుణ్యాలు

**రాష్ట్రస్థాయి పోటీల్లో నల్లగొండ విద్యార్థుల ప్రతిభ**

నల్లగొండ, ఆగష్టు (అన్వేషనేత్రం ప్రతినిధి): అబాకస్ శిక్షణతో విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, వేగంగా లెక్కలు చేసే సామర్థ్యం పెరుగుతుందని నల్లగొండ టూటౌన్ సీఐ ఆదిరెడ్డి తెలిపారు. నల్లగొండలోని ఎస్ఐపీ అబాకస్ సంస్థలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రాడిజీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అబాకస్ అభ్యాసం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, ఆలోచనా సామర్థ్యం పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని సూచించారు. మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు, సమాజానికి ఉపయోగపడేలా తమ ప్రవర్తనను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్





నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి విద్యపై దృష్టి సారించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అబాకస్ నల్లగొండ ఇన్‌చార్జి భవాని మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో రన్నరప్‌గా రిషిదర్, హరిణి, విరాట్, అజితేష్‌రెడ్డి నిలిచారని తెలిపారు. మొత్తం 35 మంది విద్యార్థులు రాష్ట్ర అవార్డులు సాధించినట్లు వెల్లడించారు. గత రెండేళ్లుగా నల్లగొండలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అబాకస్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. అబాకస్ ద్వారా గణన వేగంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి పాఠశాల విద్యకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, యశ్వంత్, యువిన్‌రెడ్డి, స్వాతి కృష్ణ, గిరిబాబు, ఎల్లయ్య, వెంకటరెడ్డి, పరమేష్, కృష్ణ, సుధీర్‌రెడ్డి, అబ్బాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలపై మహా సమరం.. ఎన్‌జీ కళాశాల నుంచి శ్రీకారం

**నల్లగొండ, ఆగస్టు 3 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):**

నల్లగొండలో వ్యసన రహిత సమాజ నిర్మాణానికి మరో కీలక అడుగు పడనుంది. నాగార్జున ప్రభుత్వ కళాశాలలో మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ స్పందన్, నల్లగొండ జిల్లా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా వ్యసన విముక్తి మహా ఉద్యమ ప్రతిజ్ఞను జిల్లా స్థాయిలో ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ప్రారంభించనుండగా, గౌరవ అతిథిగా లయన్ రామ్మోహన్, విశిష్ట అతిథిగా నల్లగొండ జిల్లా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బాధ్యురాలు బ్రహ్మకుమారి ధనలక్ష్మి పాల్గొననున్నట్లు వెల్లడించారు. సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మాధ్యమాల వ్యసనాల నుంచి యువతను దూరం చేయడం, మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. చైతన్యవంతమైన పౌరులు, బలమైన సమాజ నిర్మాణం, మాదక ద్రవ్య రహిత భారతదేశ లక్ష్య సాధనకు ఈ ఉద్యమం దోహదపడుతుందని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు, పట్టణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ బంజారాహిల్స్ - హైదరాబాద్ కార్యాలయంలో హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు పొనుగోటి జంగారావు ఇంజమూరి వెంకటయ్య పాతకోటి లింగారెడ్డి చందమళ్ళ వెంకన్న యడవెల్లి వెంకటకృష్ణ లు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ బక్కని నర్సింహులు అరవింద్ కుమార్ గౌడ్ టీటీడి డైరెక్టర్ నన్నూరి నర్సిరెడ్డి రాష్ట్ర పార్టీ నాయకులు స్పోక్ మెన్ నెల్లూరు దుర్గా ప్రసాద్ సామా భూపాల్ రెడ్డి జి వి జి నాయుడు నల్లగొండ పార్లమెంటు కసిరెడ్డి శేఖర్ రెడ్డి గార్ల తో సమావేశం అయిన సందర్భంగా పార్టీ స్థితి గతుల



పట్ల తెలుపగా పార్టీ కమిటీల విషయమై నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల గ్రామాల నాయకులకు తెలిపి కమిటీలు వేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఇటీవలి జరిగిన నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీ తరుపున కో- ఆప్షన్ కౌన్సిలర్ గా ఎన్నికైన పొనుగోటి జంగారావు సతీమణి శోభా గారి తరుపున జంగారావు గారిని రాష్ట్ర పార్టీ అధిష్టానం సన్మానించినారు.

మరొక్కసారి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అన్ని గ్రామాల నాయకులను సమీకరించి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అధిష్ఠాన నాయకులను కలవనున్నట్టు పొనుగోటి జంగారావు ఇంజమూరి వెంకటయ్య తెలిపారు. అనంతరం పార్టీ కొరకు శ్రమించి అకాల మరణం చెందిన పాల్వాయి రమేష్ గారి కుటుంబ సభ్యులకు పార్టీ సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని నారా చంద్రబాబునాయుడు గారికి విజ్ఞాపన పత్రం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు గారి ద్వారా అందజేశారు.

భక్తి, సంప్రదాయం, సంస్కృతికి ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల మహోత్సవం సందర్భంగా ప్రతి ఇంటా అమ్మవారి కరుణాకటాక్షాలు, ప్రతి హృదయంలో ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ

తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు

అనుమాండ్ల తిరుపతి రెడ్డి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ --
తొర్రూరు





# అపూర్వ సమ్మేళనాన్ని జయప్రదం చేయుటకు ఇన్చార్జిల నియామకం

**తొలుత ఉమ్మడి పది జిల్లాల ఇన్చార్జిల్లా నియామకం: డాక్టర్ పిడమర్తి రవి**

సెప్టెంబర్ 16న రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయుట కొరకు ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పది ఉమ్మడి జిల్లాలకి ఇన్చార్జిలను నియమించిన ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ విడమర్తి రవి. జిల్లా ఇన్చార్జులు ఆ జిల్లాలలో సన్నహాక సభలు సమావేశాలు నిర్వహించి సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో చేపట్టిన రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వరంగల్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మద్దెల సంతోష్ ముదిరాజ్ ఖమ్మం-గద్దం శ్రీరామ్ కరీంనగర్-డాక్టర్ కావేటి సతీష్ యాదవ్ మెదక్-అల్లుడు జగన్ ముదిరాజ్ రంగారెడ్డి-సంజయ్ గౌడ్ హైదరాబాద్- ముప్పూరి కుమార్ నిజామాబాద్-



ఎండల ప్రదీప్ మహబూబ్నగర్-ఎండి రహీం ఆదిలాబాద్-ఇండోల్ రాథోడ్ నల్లగొండ-నరేందర్ గౌడ్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గద్దల అంజిబాబు, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ చందర్ నాయక్, ఉద్యమకారులు కందుల శ్రీను, డాక్టర్ అందే కృష్ణ, దర్శనం జాన్, దుడపాక సురేష్, బోరెల్లి సురేష్, జోగు గణేష్, నక్క మహేష్, మొగిలిగిద్ద ప్రసాద్ కల్వకుర్తి శ్రీశైలం ఆరెకంటి శ్రీకాంత్ సత్తి గాని సతీష్ మీసాల మహేష్ నాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# జంతర్ మంతర్ సామాజిక పాఠాలు

పద్దెనిమిదవ శతాబ్దంలో సైన్స్ పాఠాలు చెప్పిన జంతర్ మంతర్ ఇపుడు సామాజిక పాఠాలు చెప్తున్నది. అధికారపక్షానికి, ప్రతిపక్షాలకు రాజకీయ పాఠాలు కూడా. జంతర్ మంతర్ ఆందోళన ప్రస్తుత దశ ముగియవచ్చు. అయినా పాఠాలు కొనసాగుతున్నాయి. ఇది పరిశీలకులకు తోస్తున్న మాట మాత్రమే కాదు. కాక్రోచ్ జనతా పార్టీ పేరిట సరికొత్త చైతన్యాలు చూపిన యువతరం, తమ ఉద్యమం ఇంతటితో ముగియలేదని, భవిష్యత్తులోకి చాలా దూరం ప్రయాణించవలసి ఉన్నదని, ప్రయాణించగలమని, ప్రస్తుతానికి ఇది ఒక మజిలీ మాత్రమేనని స్వయంగా పదే పదే ప్రకటిస్తున్నారు.



ప్రధానంగా విద్యారంగ సమస్యలతో ఆరంభించిన కాక్రోచ్ యువతరం, అందుకు మాత్రమే పరిమితం కాకుండా అనేక ఇతర సామాజిక అంశాలను కూడా ప్రస్తావిస్తుండటం గమనార్హమైన విషయం. ఇటువంటి ధోరణి కొంతవరకు వామపక్ష విద్యార్థి సంఘాలలో ఉండటం తెలిసిందే కాగా, అటువంటి మొగ్గు ఏమీ ప్రకటిత రూపంలో లేని ఒక సరికొత్త వేదిక నాయకత్వాన కనిపించటం ఒకటైతే, అసలు మొత్తం విద్యార్థి లోకానికి, యువజన లోకానికి వ్యాపించి కనిపించటం గమనించదగ విశేషం.

వారు ఒకవైపు విద్యా వ్యవస్థను, మరొక వైపు రాజకీయ వ్యవస్థను కూడా ప్రశ్నించటం గమనించదగ్గది. పరిణతి చూపితేనే పాలకులకు గౌరవం కాక్రోచ్ తక్షణ ఆందోళనకు ప్రేరణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన అవమానకర వ్యాఖ్యలన్నది తెలిసిందే. అదే కాక్రోచ్‌ను తమ పేరుగా తీసుకున్న యువకులు వెంటనే లేవనెత్తిన ప్రశ్నలను చూడండి. బొద్దింకలు మురికినుంచి పుట్టుకు వచ్చే అనారోగ్యకరమైన కీటకాలన్నది నిజమేగాని, మన వ్యవస్థ మురికిగా తయారు కావటం వల్లనే ఇది జరుగుతున్నది. మరి ఈ మురికి వ్యవస్థకు బాధ్యత ఎవరికి? బొద్దింకలదా లేక ఆ మురికి వ్యవస్థను సృష్టించిన వారిదా? తన వ్యాఖ్యలు పట్ల నిరసన రావటంతో ప్రధాన న్యాయమూర్తి వివరణ ఇవ్వ బూనారుగాని అది చెల్లుబాటు కాలేదు. ఎందుకంటే తను నకిలీ లా డిగ్రీల వారిని ఉద్దేశించి ఆ వ్యాఖ్య చేసిన మాట నిజమే అయినా, ఈ దేశపు యువతరం ఎటువంటి వ్యవస్థలో, ఎటువంటి జీవిత పరిస్థితుల కారణంగా, ఇటువంటి మార్గాలను అనుసరించవలసిన విధిలేని స్థితి ఏర్పడుతున్నది? దీని అర్థం వారు ఈ మార్గాన్ని అనుసరించ వలసి రావటం సరైనదని కాదు. అందువల్ల తాత్కాలికంగా వారికి, వ్యవస్థకు కొంత హాని కలుగుతుందన్నది నిర్వివాదాంశం. అదే సమయంలో కార్యకారణ సంబంధం అనే దానిని విస్మరించి, ఈ మురికి వ్యవస్థకు బలి అవుతున్న వారిన్ని తమ మార్గమే సరైనది కాదని కోర్టులు నిందించటం సరైనదవుతుందా? అందువల్ల సమస్య పరిష్కారమవుతుందా? సమస్యను పరిష్కరించవలసింది కోర్టులని యువతరం ఏమీ అనటం లేదు. కాని కోర్టు వ్యాఖ్యను ఆధారంగా తీసుకుని వ్యవస్థను ప్రశ్నిస్తున్నారు. పార్టీలను, ప్రభుత్వాలను సవాలు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వాన్నే కాదు. అన్ని పార్టీలనూ. ఎందుకంటే పరీక్షలు, విద్య ఈ విధంగా ఉండటానికి అందరూ బాధ్యులే. అందరూ ఏవో ఒక దశలో కేంద్రంలోనో, రాష్ట్రాలలోనో పరిపాలించిన వారే, పరిపాలిస్తున్నవారే. ఇదే ఆందోళన సందర్భంగా యువతరం, అసలు మన దేశంలో విద్యారంగం మొదటి నుంచి ఎట్లా ఉంది? మన కళ్లముందే అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలలో ఏవిధంగా అమలవుతున్నది? ఇక్కడ మెరుగైన విద్య ఖరీదుగా మారి కొన్ని వర్గాలకు అందుబాటులో ఉండగా, తక్కిన విస్తృతమైన వర్గాలు ఇన్ని దశాబ్దాలు గడిచినా ఎందుకు వెనుకబడి ఉన్నాయి? ప్రభుత్వ పాఠశాలలు అధ్వానంగా మారుతుండటానికి బాధ్యులెవరు? అని ప్రశ్నిస్తూ ఇదంతా మారాలంటున్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల సామర్థ్యం ఎంత? ఆసక్తికరంగా ఆ స్థితిని వారు దేశంలోని పేదరికానికి, ధనికపేద తారతమ్యాలకు, ప్రభుత్వాల విధానాలవల్ల కొందరు సూపర్ రిచ్‌గా మారుతుండటానికి ముడిబెట్టి చర్చిస్తున్నారు. ఈ ప్రశ్నలన్నీ తక్షణ సందర్భంలో కేంద్రంలోని అధికార పక్షానికి సంబంధించిన అయినా, అన్ని పార్టీలకూ వేయటం కనిపించింది. ఇవన్నీ చదువులతో ఆరంభించి దేశంలోని పేదరికం వరకు మొత్తం వ్యవస్థతో నిమిత్తంగల సామాజిక ప్రశ్నలు, పాఠాలు అవుతున్నాయి. ఇది అన్ని పార్టీలూ గుర్తెరగాలి. అట్లాగాక, ఈ యువతరం వెల్లువ తమకు రాజకీయంగా ఉపయోగపడగలదని భావించి అందుకోసం ప్రయత్నించినట్లయితే అది, రేపు తమకు కూడా ఎదురు తిరగగలదు. ఈ మాట కేవలం ఊహాగానం కాదు. ఆందోళన సాగిన రోజులలో వేలాదిగా వెలువడిన సోషల్ మీడియా పోస్టులలో నాయకులుగాని, సాధారణ విద్యార్థులు గాని చేసిన వ్యాఖ్యలు తగినన్ని గమనించిన వారు ఈ మాట గుర్తించే ఉంటారు.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

న్యూఢిల్లీ :

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్బంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

ఇంటర్నెట్:

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమాన్ ప్రారంభం

## ప్రారంభించిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి









ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ లోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమాన్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది ఆలయ కమాన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారుఆలయ కమిటీ కాలనీవాసులతో కలిసి ఆలయ కమాన్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమాన్ దాత అన్నపురెడ్డి ఈశ్వర్ రెడ్డి ,అన్నపురెడ్డి అన్నపూర్ణ రెడ్డి గారు ,విజయ్ కార్తీక్ రెడ్డి గారు ,ఈశా రెడ్డి గారు ,కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్. నరసింహ చారి గారు , సల్ల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి,వీరయ్య రవీందర్, వెంకటాచారి, నవీన్ రెడ్డి, సోమయ్య, వెంకటేష్ యాదవ్ ,ముకుందం, మధుసూదన్ రెడ్డి ,నగేష్ యాదవ్ , తుమ్మల దేవేందర్ రెడ్డి,కుమ్మరి సత్తయ్య ,మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలుఅందించాలి.....

### కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి........

మోత్కూర్ లో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి విస్తృత సమావేశం..... మోత్కూర్ మండల అధ్యక్షులు కూరెళ్ళ సైదులు మాదిగ మండల ఇన్చార్జి పల్లె నవీన్ మాదిగ గార్ల ఆధ్వర్యంలో జరిగినసమవేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన విధంగా అంబేద్కర్ అభయస్తం పేరుతో 12 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలి

ఉద్యమకారులకు పింఛన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలి.....

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా ప్రతి దళితుడికి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ.12 లక్షల చొప్పున ఆర్థిక సాయం తక్షణమే అందించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ గారి పిలుపుమేరకు ఎస్సీ కార్పొరేషన్ నిధుల్లో వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని, అసలు ఈ కార్పొరేషన్ ద్వారా ఎంతమంది దళితులకు లబ్ధి చేకూర్చారో ప్రభుత్వం బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో దళితులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. ప్రస్తుత కాలంలో రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం ఏమాత్రం సాధ్యం కాదని, ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. గత 32 ఏళ్లుగా ఏబీసీడీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసి జైలుపాలైన, అమరులైన ఉద్యమకారుల కుటుంబాలకు పింఛన్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యువసేన రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి వెంకటేష్ కూరెళ్ళ వీరపెదులు మాదిగ జిల్లా నాయకులు కూరెల్లరాజశేఖర్ మాదిగ బందెల శీను మాదిగ నాయకులు మెంట స్వామి మేడి అచ్చితం కడియం స్వామి కర్నే రమేష్ కూరెల్ల ప్రభాకర్ కూరెల్ల నవీన్ కూరెళ్ళ కిరణ్ ఆదిమల కిరణ్ కూరల బిక్షం మెంటబిక్షం కూరెళ్ళ ముత్తయ్య కూరెల్ల అంజయ్య వడ్డేపల్లి అంజయ్య మేడి ఎల్లయ్య కళ్లెం రమేష్ పందుల విగ్నేష్



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామావత్ గోపి అకాల మరణం బాధాకరం -- దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు

చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మ తండాకు చెందిన కాంగ్రెస్







పార్టీ సీనియర్ నాయకుడు రామావత్ గోపి అకాల మరణం తీవ్ర విషాదకరమని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు అన్నారు.రామావత్ గోపి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామావత్ గోపి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కాలం పాటు నిస్వార్థంగా సేవలందించిన అంకితభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, పార్టీ కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొని ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, దేవరకొండ మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామావత్ పాండు, యువజన కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షుడు సాయి రాథోడ్, మాజీ ఎంపీటీసీ లక్షణ్ నాయక్, గోప్య నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు వంశీ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు శ్రీ యాతాకుల భాస్కర్ మాదిగ అన్నగారు నీ శాలువతో సత్కరించడం జరిగినది ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఎల్ వి ఆర్ నీ యాతాకుల భాస్కర్ గారు శాలువాతో సత్కరించడం జరిగింది

# రూ.18 లక్షల సహాయంతో యువకుడి ప్రాణానికి అండగా నిలిచిన రాజగోపాల్ రెడ్డి




ఒకటి కాదు... రెండు కాదు... ఏకంగా రూ.18 లక్షలు! ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు... ఒక యువకుడి ప్రాణాన్ని నిలబెట్టిన అపారమైన మానవత్వానికి నిదర్శనం. మాట ఇస్తే మాట తప్పని ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ఇది మరో గొప్ప ఉదాహరణ. ప్రజల కష్టాల్లో అండగా నిలవడం, ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటం తన బాధ్యతగా భావించే నాయకుల్లో మునుగోడు ముద్దుబిడ్డ, నల్గొండ టైగర్ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు మరోసారి తన విశాల హృదయాన్ని, సేవాభావాన్ని చాటుకున్నారు. నాంపల్లి మండలం ఫకీర్‌పురం గ్రామానికి చెందిన ముదిగొండ యాదయ్య, తండ్రి కృష్ణయ్య తీవ్ర అనారోగ్య సమస్యతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో, జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు రూ.18 లక్షల ఆర్థిక సహాయం అందించి, 23 ఏళ్ల యువకుడి జీవితంలో ఆశాదీపంగా నిలిచారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి ధైర్యం ఇవ్వడం, ఆపదలో ఉన్న వారి కన్నీటిని తుడవడం, ఒక ప్రాణాన్ని కాపాడేందుకు ఎలాంటి ఆలోచన లేకుండా ముందుకు రావడం ఆయనలోని గొప్ప మానవత్వానికి ప్రతీక. పదవులు, రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు స్పందించే ఇలాంటి సేవా దృక్పథం అరుదైనది. రాజగోపాల్ రెడ్డి గారి ఈ గొప్ప సహాయాన్ని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు జీవితాంతం గుర్తుంచుకుంటామని తెలిపారు. "ఇలాంటి మానవత్వం కలిగిన నాయకుడు మా ఎమ్మెల్యేగా ఉండటం మా అదృష్టం" అంటూ గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. మానవత్వమే మహోన్నతమైన సేవ... ప్రజల కన్నీళ్లను తుడిచే హృదయం ఉన్న నాయకత్వానికి అభినందనలు. ప్రజల కోసం నిలిచే ప్రతి అడుగు... సేవకు, సమాజానికి ఒక స్ఫూర్తి.

# భూభారతి ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల డిమాండ్లపై కలెక్టర్‌కు వినతిపత్రం

### టీజీబీఎఫ్‌టీఎస్ఏ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమం

నల్లగొండ,ఆగస్టు 3 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్‌టీఎస్) ఉద్యోగులు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ (టీజీబీఎఫ్‌టీఎస్ఏ) ఆధ్వర్యంలో జిల్లా సమన్వయకర్త జానీ పాషా నేతృత్వంలో ఉద్యోగుల ప్రతినిధులు కలెక్టరేట్‌కు చేరుకుని తమ సమస్యలను వివరించారు. రెవెన్యూ శాఖలో గత ఎనిమిదేళ్లుగా భూ సంబంధిత సేవల నిర్వహణలో ఎఫ్‌టీఎస్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారు తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు ప్రభుత్వ భూ సేవల అమలులో భాగస్వాములై రైతులు, ప్రజలకు భూ రికార్డుల నిర్వహణ, సాంకేతిక సహాయం, క్షేత్రస్థాయి సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు.



అయితే ఉద్యోగ భద్రత లేకపోవడం, సేవల పునరుద్ధరణలో జాప్యం, 15 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల సేవలను వెంటనే పునరుద్ధరించాలని, ప్రస్తుతం విధుల్లో ఉన్న 636 మంది ఉద్యోగులను కొనసాగించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, ఉద్యోగుల వివరాలను సమీకృత ఆర్థిక నిర్వహణ సమాచార వ్యవస్థ (ఐఎఫ్ఎంఐఎస్)లో నమోదు చేసి ప్రతి నెలా సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూభారతి పోర్టల్ నిర్వహణలో అనుభవం కలిగిన ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం నిరంతరంగా వినియోగించుకోవాలని, వారికి తగిన గుర్తింపు కల్పించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.



ఈ సందర్భంగా జిల్లా అధికారులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు ఉద్యోగుల ప్రతినిధులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన రెవెన్యూ సేవలు అందించడంలో ఎఫ్‌టీఎస్ ఉద్యోగుల సేవలు కొనసాగించడం అవసరమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా నుంచి పాల్గొన్న నాయకుల్లో జిల్లా కోఆర్డినేటర్ జానీ పాషా, జిల్లా ట్రెజరర్ నాగరాజుతో పాటు నదీమ్, అశోక్, నరేష్, హర్ష, బాలాజీ, వాలు, సతీష్, అవినాష్, ముబీన్, శంకర్ తదితరులు ఉన్నారు.









మంత్రి సీతక్క అమ్మ సూర్య అన్న గుండు లక్ష్మణ్ వర్మ గాంధీ భవన్‌లో 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొననున్నారు
గాంధీ భవన్, హైదరాబాద్
బుధవారం, 05-08-2026
ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు



ఆ పార్వతీ-పరమేశ్వరులకు ప్రతిరూపాలైన కొండా దంపతుల దీవెనలతో..తల్లిదండ్రుల ఆశీస్సులతో సోమవారం పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్న బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు..సీనియర్ జర్నలిస్ట్ వేముల మహేందర్ గౌడ్..సునీత దంపతుల తనయుడు వేముల సాయి చరణ్ గౌడ్ కు హృదయ పూర్వకమైన పుట్టినరోజు శు భాకాంక్షలు ????????

సాయి చరణ్ గౌడ్ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి దివ్యమైన అనుగ్రహంతో నిండు నూరేళ్లు, సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని..చదువుల్లో రాణించి..పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..తోడబుట్టిన తోబుట్టువులకు..తోటి స్నేహితులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనసారా ఆ సాయి భగవానుడిని వేడుకుంటున్నాం

-ఎన్ని కష్టాలెదురైనా నిరంతరం నీ విజయం కోసం పరితపించే నీ యొక్క తల్లిదండ్రులు

# అమెరికాలో ఘనంగా టీడీఎఫ్ కార్యక్రమం..


వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రవాస ప్రముఖులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు..అమెరికాలో నిర్వహించిన టీడీఎఫ్ (ణఖీ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారతదేశం నుంచి విచ్చేసిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అమెరికాలోని తెలుగు సంఘాల ప్రతినిధులు, ప్రవాస భారతీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొని పలువురు ప్రముఖులను కలుసుకుని ఆప్యాయంగా





ముచ్చటించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ సామాజిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలకు టీడీఎఫ్ వంటి సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ప్రవాస భారతీయులు తమ మాతృభూమితో అనుబంధాన్ని కొనసాగిస్తూ విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష సేవలు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస భారతీయుల సహకారం ఎంతో కీలకమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి వేదికల ద్వారా పరస్పర సహకారం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన నాయకులు, ప్రముఖులతో కలిసి జ్ఞాపక చిత్రాలు దిగారు.




# ఇన్ఫర్మేషన్

రేపు అనగా తేది: 04-08-2026 మంగళవారం నాడు ఉదయం 09:30 గంటలకు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొంటారు. అదేవిధంగా ఉదయం 10:30 గంటలకు కేతపల్లి మండల కేంద్రంలోని కేతపల్లి మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. గమనిక: సంబంధిత లబ్ధిదారుల వివరాలు ఆయా మండలాల పార్టీ అధ్యక్షుల వద్ద అందుబాటులో ఉంటాయి. కావున సంబంధిత లబ్ధిదారులను వెంట తీసుకుని, నిర్ణీత సమయానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరడమైనది.
ఇట్లు,
ప్రభుత్వ విప్ కార్యాలయం
పన్నాలగూడెం, నకిరేకల్..

# యువతకు నైపుణ్యం - ఉపాధికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ





నైపుణ్యం, ఉపాధి, స్వయం ఉపాధికి ఒకే వేదిక
ఫ్యూచర్ సిటీలో రూ.200 కోట్లతో యూనివర్సిటీ నిర్మాణం
26 ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు
అప్రెంటిస్‌షిప్‌తో
అనుసంధానమైన పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన కోర్సులు.







ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి గాంధీ భవన్ లో ప్రతి బుధవారం జరిగే "ప్రజలతో ముఖాముఖి" కార్యక్రమంలో గౌరవ శ్రీ ధనసరి అనసూయ (సీతక్క) పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు పాల్గొననున్నారు.
గాంధీ భవన్, హైదరాబాద్.
బుధవారం 05-08-2026
ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం గం. 01:00ల వరకు








బాధిత కుటుంబానికి అండగా నిలిచిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే శ్రీ జయవీర్ కుందూరు గారు నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో నిన్న ప్రమాదవశాత్తు ధర్మారపు వెంకన్న-సైదమ్మ గార్ల గడ్డివాము అగ్నికి ఆహుతైన విషయాన్ని స్థానిక నాయకులు తెలియజేసిన వెంటనే, తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి రు:20,000/- లను ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేసిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు





RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట

## ప్రపంచకప్‌కు భువనేశ్వర్ ను
# తీసుకోవాలి
### టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన ప్రతిపాదిత భారత జట్టును ప్రకటించాడు. ఆశ్చర్యకరంగా ఈ టోర్నీకి రిషభ్ పంత్, మహమ్మద్ షమీ వంటి సీనియర్ ఆటగాళ్లు అవసరం లేదని చెప్పిన అశ్విన్.. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌ను కచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. అయితే 2022 జనవరిలో భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరి వన్డే మ్యాచ్ ఆడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో భువనేశ్వర్ కుమార్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. 28 వికెట్లతో సత్తా చాటి అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2027 జట్టు గురించి మాట్లాడిన అశ్విన్.. సౌతాఫ్రికా కండిషన్స్‌కు భువనేశ్వర్ కుమార్ బౌలింగ్ సరిగ్గా సరిపోతుందని అభిప్రాయపడ్డాడు.వెంటనే భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకొని మెగా టోర్నీకి సిద్ధం చేయాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌ను అశ్విన్ కోరాడు. దేశవాళీ క్రికెట్ టోర్నీలు ఆడి భువనేశ్వర్ కుమార్ కూడా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని అతనికి సలహా ఇచ్చాడు. 'సౌతాఫ్రికా కండిషన్స్‌లో భువనేశ్వర్ కుమార్ వంటి బౌలర్ టీమిండియాకు అవసరం. అతని అనుభవం జట్టుకు కలిసొస్తుంది. అతను వెంటనే ఫస్ట్ క్లాస్ క్రికెట్, విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నీలు ఆడి ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. సౌతాఫ్రికాలో వన్డే ప్రపంచకప్ ఆడేందుకు సిద్ధం కావాలి.'అని అశ్విన్ పేర్కొన్నాడు. అశ్విన్ ఎంపిక చేసిన జట్టులో రిషభ్ పంత్, సంజూ శాంసన్, మహమ్మద్ షమీతో పాటు వాషింగ్టన్ సుందర్‌లకు అవకాశం కల్పించలేదు. అదే విధంగా కుర్రాళ్లైన వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, శివమ్ దూబే, రవిబిష్ణోయ్‌లను తీసుకోలేదు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, అర్ష్‌దీప్ సింగ్‌లకు మాత్రం అవకాశం దక్కవచ్చని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలను తప్పకుండా వన్డే ప్రపంచకప్ ఆడాల్సిందేనని అశ్విన్ తెలిపాడు. ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేసిన అశ్విన్.. రెండో కీపర్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంచుకున్నాడు.





## శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా
### ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గిన బుమ్రా
### ఆగస్టు 15న టెస్టు సిరీస్ ప్రారంభం

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసుకున్నాడు. దీంతో జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు పూర్తిగా అందుబాటులో ఉంటాడు. భారత్, శ్రీలంకల మధ్య రెండు టెస్టుల సిరీస్ ఆగస్టు 15న ప్రారంభం కానుంది. రెండో టెస్టు ఆగస్టు 23న జరగనుంది. అంతకుముందు జస్ప్రీత్ బుమ్రా లభ్యతపై సందేహాలు వ్యక్తమయ్యాయి.శ్రీలంక పర్యటనకు భారత టెస్ట్ జట్టులో ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేశారు. కానీ ఇప్పుడు వైద్య బృందం అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో జరిగిన తప్పనిసరి ఫిట్‌నెస్ పరీక్షలో జస్ప్రీత్ బుమ్రా విజయవంతంగా ఉత్తీర్ణుడయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో తగిలిన గాయం నుంచి జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా కోలుకున్నాడు. అందువల్ల జస్ప్రీత్ బుమ్రా శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల్లోనూ భారత పేస్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించనున్నాడు. ఈ గాయం కారణంగా లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు బుమ్రా దూరమయ్యాడు.భారత జట్టు ఇప్పటికే గాయాల సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో బుమ్రా రీ-ఎంట్రీ ఇచ్చాడు. బుమ్రా రాక బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసి, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రచారంలో భారత్ అవకాశాలను పటిష్టం చేస్తుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నటనలో అడుగుపెట్టా

తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అందాల తార ప్రీతి ముకుందన్ అభిప్రాయపడింది. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళీ'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా.


## 3న అగాధ ట్రైలర్
# విడుదలకు సన్నాహాలు

సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆగస్టు 3 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## రామాయణ మూవీలో డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో రచ్చ

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ పలు అంశాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేతాయుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేతాయుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేతా యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు.


Image posted on X by filmyexplorer

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434